నాటి సత్యన్న పేరే .. నేటి సత్తెనపల్లి

- రేపు సత్తెనపల్లిలో సత్యన్న విగ్రహావిష్కరణ, సభ
- హాజరుకానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

సత్తెనపల్లి: పల్లవులు, విష్ణుకుండీలు, కాకతీయులు పరిపాలించిన రాజ్యంలో కొంత భాగమే సత్తెనపల్లి ప్రాంతమని చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది. 1707–1712 ఏళ్ల మధ్య కాలంలో మానూరు, వాసిరెడ్డి సంస్థానాల కింద పరిపాలన సాగేది. 1977లో వీరి మధ్య జరిగిన ప్రాంతాల విభజనతో సత్తెనపల్లి ప్రాంతాన్ని మానూరు వారి జమానా కిందకు వచ్చింది. నాడు సత్యన్న అనే వడ్డెర నాయకుడు పేరు మీద కొన్ని గృహాలు ఇక్కడ నిర్మించారు. అతని పేరు కాస్తా రాను రాను సత్తెనపల్లిగా మారింది. కాలక్రమేణ సత్తెనపల్లిగా స్థిరపడిపోయింది. పట్టణంలో గడియార స్తంభం గుంటూరు– మాచర్ల ప్రధాన రహదారి మధ్య ఉంటుంది. కాలక్రమంలో అది కనుమరుగవ్వగా దాని పునర్ నిర్మాణానికి గత టీడీపీ పాలకులు సహకరించలేదు. ప్రస్తుత శాసనసభ్యుడు, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చొరవతో ఆర్యవైశ్యులు తిరిగి పునర్ నిర్మాణం చేపట్టారు. 1984 మార్చి 2న సత్తెనపల్లిని పురపాలకంగా మార్చారు. అప్పట్లో నన్నప నేని రాజకుమారి శాసనసభ్యురాలుగా పని చేశారు.

వైఎస్ హయాంలో మార్క్ అభివృద్ధి...

- 1987 మార్చి 35 తేదీ నుంచి పురపాలన అమల్లోకి వచ్చింది. మొదటి మున్సిపల్ చైర్మన్ వెలుగురి విజయ వెంకట లక్ష్మీనారాయణ హయాంలో నిధులు పెద్దగా రాలేదు. –1995 మార్చి 29వ తేదీ నుంచి మున్సిపల్ చైర్పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన కొడాలి ఉమాదేవి కొన్ని గ్రావెల్ రోడ్లను తారు రోడ్లుగా మార్చారు. ప్రధానంగా రైల్వే స్టేషన్ కి వెళ్లే తారు రోడ్డు ఆమె హయాంలోనే ఏర్పాటు చేశారు.
- 2000 మార్చి 29వ తేదీ నుంచి మూడో మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన కొల్లిపర కాశీ విశ్వనాథం రహదారులు, డ్రైయిన్లు, విద్యుత్ పోల్స్ ఏర్పాటు, మౌలిక వసతుల కల్పనకు పాటు పడ్డారు.
- 2005 సెప్టెంబర్ 29వ తేదీ నుంచి పాలనలోకి అడుగుపెట్టిన నాలుగవ మున్సిపల్ చైర్ పర్సన్ గంటా సరస్వతి అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో అప్పటి ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి నేతృత్వంలో రూ.500 కోట్లతో పట్టణాన్ని మార్క్ అభివృద్ధి పరిచారు. పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్క రించేందుకు రూ. 14.50 కోట్లతో లక్కరాజు గార్లపాడు రోడ్ లో 120 ఎకరాల పొలాన్ని కొనుగోలు చేసి చెరువు తవ్వించారు. యుఐడీఎస్ఎస్ఎంటీ కింద రూ.20.06 కోట్లు, హడ్కో కింద రూ. 14 కోట్లు ఖర్చు చేసి రిజర్వాయర్లు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, ఫిల్టరేషన్ ప్లాంట్లు, ఐదు ఓవర్ హెడ్ ట్యాంకులు, 60 కిలో మీటర్ల పైపులైను ఏర్పాటు చేశారు. ఇవి కాక రూ.15.38 కోట్లతో మురికివాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించారు. లైలా కింద రూ. 1.40 కోట్లు, జల్ కింద రూ.1.50 కోట్లు, రైల్వేస్టేషన్ రోడ్ లోని ఖాళీగా ఉన్న చెరువును పార్కుగా తీర్చిదిద్దేందుకు చుట్టూ బండ్ స్త్రంత్ నింగ్‌కు రూ.2.2 కోట్లు ఖర్చు చేశారు. సుమారు రూ. 500 కోట్ల పైనే అభివృద్ధి చేపట్టి గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక స్థానాన్ని ఆమె పొందగలిగారు.
- 2014 జూలై 2 నుంచి పాలన పగ్గాలు చేపట్టిన ఐదవ చైర్మన్ యెల్లినేడి రామస్వామి హయాంలో వావిలాల స్మృతి వనం, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ వంటి అభివృద్ధి పనులు జరిగినప్పటికీ అభివృద్ధి పేరుతో అవినీతి ఎక్కువగా జరిగిందనే ప్రచారం ఉంది.
- 2021 మార్చి 21 నుంచి పాలన పగ్గాలు చేపట్టిన ఆరవ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు చొరవతో రెండేళ్ళ కాలంలోనే సుమారు రూ. 11 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.3 కోట్లతో పట్టణంలో మూడు అర్బన్ హెల్త్ సెంటర్ భవనాల నిర్మాణం జరుగుతుంది. ప్రధానంగా రోడ్లు, డ్రైయిన్‌లు, కల్వర్ట్‌ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చారు.



సత్తెనపల్లికి చిహ్నంగా నిలిచే గడియార స్తంభం సెంటర్



సత్తెనపల్లి తాలూకా సెంటర్‌లో ఆవిష్కరణకు సిద్ధమైన సత్యన్న విగ్రహం

సత్తెనపల్లి పట్టణ స్వరూపం

జనాభా	: 56,7214
విస్తీర్ణం	: 21.88 చదరపు కిలోమీటర్లు
ఓటర్లు	: 46,171 మంది
వార్డులు	: 31

భౌగోళిక స్వరూపం ఇలా...

సత్తెనపల్లి నియోజకవర్గం 1952లో ఏర్పడగా, కొంతకాలం రాజుపాలెం తాలూకా పరిధిలో, తరువాత సత్తెనపల్లి తాలూకాగా మారింది. ప్రస్తుతం సత్తెనపల్లికి ఉత్తరాన క్రోసూరు, అచ్చంపేట మండలాలు, దక్షిణాన ముప్పాళ్ళ, ఫిరంగిపురం మండలాలు, పడమర రాజుపాలెం, నకరికల్లు బెల్లంకొండ మండలాలు, తూర్పున మేడికొండూరు పెదకూరపాడు మండలాలు ఉన్నాయి.

నందికొండ ప్రాజెక్టు నుంచే ఉద్యమం....

సత్తెనపల్లి ఆరంభం నుంచి ప్రజా ఉద్యమాలకు నిలయంగా నిలిచింది. 1952–53లో నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి రైతు ఉద్యమం ఇక్కడి నుంచే మొదలైంది. పట్టణంలోని పాత బస్టాండ్ లో అప్పట్లో బహిరంగ సభ నిర్వహించి ఇక్కడి నుంచి గ్రామాల్లో చైతన్యం కల్పించారు. అప్పట్లో ఆలిండియా నాయకత్వం సత్తెనపల్లి వచ్చింది.

క్లుప్తంగా

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే శంకరరావు



ధరణికోట ముస్లింసోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే శంకరరావు

అమరావతి: మండల పరిధిలోని ధరణికోట, ఎండ్రాయి గ్రామాల్లో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసదీక్షలో ఉన్న ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో బుధవారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. తొలుత ధరణికోటలో ముస్లింలతో కలిసి మసీదులో ప్రార్ధనలు చేసి ఉపవాసదీక్షలో ఉన్న ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. సమాజం పట్ల బాధ్యత, తోటివారిపట్ల ప్రేమతో సన్మార్గంలో జీవించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ముస్లింల సర్వతోముఖాభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అవినీతిలేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. ముస్లిం మత పెద్దలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

రీసర్వేను వేగవంతం చేయండి

జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంసుందర్

నకరికల్లు: రీసర్వే పనులను వేగవంతం చేయాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాంసుందర్ ఆదేశించారు. మండలంలోని త్రిపురాపురం గ్రామంలో చేపడుతున్న సరిహద్దురాళ్ల పాతే పనులను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. త్రిపురాపురం గ్రామంలో సర్వే పూర్తిచేయడంపై తహసీల్దార్ ఎస్.సురేష్‌ను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకం తప్పులతడకలు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. హద్దురాళ్లను పాతే కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. చీమలమర్రి గ్రామంలో జరుగుతున్న సర్వేపనులకు సంబంధించి రీసర్వే రికార్డులు, సాదాబైనామా దరఖాస్తులు పరిశీలించారు. అనంతరం పలు అంశాలపై రెవెన్యూ, సర్వే సిబ్బందితో సమీక్ష చేసి పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.సురేష్, సర్వేయర్ చంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత కోచింగ్

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి

క్రోసూరు: పదవతరగతి పరీక్షలు రాసి పాలిటెక్నిక్ (డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్) కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్షకు కావాలిసిన ఉచిత కోచింగ్ ను క్రోసూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో ఇస్తున్నట్లు ప్రిన్సిపల్ బీవీ.రమాదేవి బుధవారం తెలిపారు. క్రోసూరులోని జెడ్పీపాఠశాల ఆవరణలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కోచింగ్ తరగతులుంటాయని తెలిపారు. అదేవిధంగా ఉచిత స్టడీమెటీరియల్ అందించబడుతుందని తెలిపారు. ప్రవేశపరీక్ష దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 30 వ తేదీ ఆఖరుతేదీ అని తెలిపారు. మే 10 వ తేదీ ఎంట్రన్స్ పరీక్ష ఉంటుందని తెలిపారు. కోచింగ్ తీసుకునే విద్యార్థుల ప్రవేశపరీక్ష దరఖాస్తు అప్‌లోడ్ చేయడం జరుగుతుందని ప్రిన్సిపల్ వివరించారు. కావున క్రోసూరు, పరిసర గ్రామాల పదవతరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోపరుచు కోవాలని కోరారు.

వృద్ధులకు అన్నసంతర్పణ

సత్తెనపల్లి: పట్టణంలో సాయి గ్రాఫిక్స్ పేరుతో ఇంటర్నెట్ సెంటర్, గ్రాఫిక్స్ ద్వారా అందరికీ సుపరిచితుడైన కూనాగు శ్రీనివాససాయి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, ప్రియ శిష్యుడు వారి సహకారంతో పట్టణంలోని మొల్లమాంబ వృద్ధుల ఆశ్రమంలో బుధవారం అన్నసంతర్పణ, పరివర్తన మానశిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో బియ్యం టిక్కీని అందజేశారు. కార్యక్రమం లో సాయి కుటుంబ సభ్యులు కూనాగు అంజలి, కూనాగు హరిణి, మిత్రులు చిల్లంచెర్ల రమణ కుమార్, చిలువూరి కృష్ణ ప్రసాద్, కొప్పురావూరి వర ప్రసాద్, తోట తిరుపతి రావు,అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

దూడల్లో వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

అమరావతి: సాధారణంగా దూడల్లో వచ్చు పలు వ్యాధులు, తీసుకోవాలసిన జాగ్రత్తలు గురించి మండల పశువైద్యాధికారి వెంకట్రామయ్య తెలిపారు. బుధవారం ఆయన రైతులకు పలు సూచనలు చేస్తూ దూడలలో మలబద్ధకము సర్వసాధారణంగా కనిపిస్తుందని, దూడలలో ఎక్కువగా మలబద్ధకం సమస్య ఉంటుందన్నారు. దూడకు జున్ను పాలు తగినన్ని త్రాగిస్తే మలబద్ధకం రాదన్నారు. దూడలు త్రాగె పాలలో కోడిగ్రుడ్డు సొన,ఇంగువ, బెల్లం కలిపి రెండు రోజులు త్రాగించాలని, ఎనిమా చేయించాలన్నారు. నట్టల సమస్య గేదె దూడలలో ఎక్కువగా ఉంటుందని, వీటివల్ల తరుచుగా విరోచనాలు కల్గి దూడ సక్రమంగా పెరగదన్నారు. వెంట్రుకలు బిరుసుగా ఉంటాయని, కడుపు క్రిందకు జారి ఉంటుందని దవడల మధ్య నీరు చేరి ఉంటుందన్నారు.నట్టల నివారణకు 8–10రోజుల వయస్సులో మొదటిసారి, ఆ తర్వాత ప్రతినెలకు ఒకసారి చొప్పున నాలుగు నెలల వరకు నట్టల నివారణ మందులు తప్పక త్రాగించాలన్నారు. దూడలకు కాక్సిడియోసిస్ అనే వ్యాధి వల్ల రక్తవిరోచనాలతో బాధపడతాయన్నారు. 15 రోజులకు ఒకసారి పశువుల కొట్టంలో సున్నము చల్లితే కాక్సిడియోసిస్ వ్యాధిని రాకుండా అరికట్టవచ్చు అని అన్నారు.

రైతుభరోసా కేంద్రాల ద్వారా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు

నకరికల్లు: రబీలో సాగుచేస్తున్న పంటలకు ఈ క్రాప్ నమోదు చేసుకున్న వరి, మొక్కజొన్న తదితర పంటలను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతుభరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ తెలిపారు. మండలంలోని త్రిపురాపురం వద్ద సాగులో ఉన్న పంటలను బుధవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ క్వింటా వరిని రూ. 2,060లకు, క్వింటా మొక్కజొన్నను రూ.1,962లకు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. పంటలను విక్రయించదలచుకున్న రైతులు రైతుభరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన పంటల రవాణా, హమాలీ చార్జీలు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్. సురేష్, మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు, సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్

17 వంటగ్యాస్ సిలెండర్లు సీజ్

అమరావతి: అమరావతిలో బుధవారం రెవెన్యూ అధికారులు హోటళ్ళు, బేకరిలు, టిఫిన్ సెంటర్‌లలో తనిఖీలు నిర్వహించి 17 వంట గ్యాస్ సిలెండర్‌లను స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దార్ విజయశ్రీ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారుల బృందం అమరావతి గ్రామంలోని హోటళ్లు, బేకరిలు, టిఫిన్. టీ సెంటర్‌లలో నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లలో వాడుకునే వంట గ్యాస్ సిలెండర్‌లను వాడటాన్ని గుర్తించి వాటిని స్వాధీనం చేసుకుని పౌరసరఫరాలశాఖకు అప్పగించారు. నిబంధనలకు వ్యతిరేకంగా వాడుతున్న వారందరిపైన కేసులు నమోదు చేయాలని తహసీల్దార్ విజయశ్రీ పౌరసరఫరాశాఖ అధికారులను ఆదేశించారు. ఈతనిఖీల్లో రెవెన్యూశాఖ సిబ్బందితో పాటుగా పౌరసరఫరాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న వంట గ్యాస్ సిలెండర్లతో అధికారులు

వైభవంగా మహంకాళి అమ్మవారి తిరునాళ్ల

మాదల(ముప్పాళ్ళ): మండలంలోని మాదల గ్రామంలో వేంచేసియున్న శ్రీమహంకాళి అమ్మవారి 43వ వార్షిక తిరునాళ్ల మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. తిరునాళ్ళను పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక కుంకుమపూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పొంగళ్ళు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయం ముందు చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీరు అందించారు. తిరునాళ్ల సందర్భంగా గ్రామంలోని ముఠా కూలీ వర్కర్స్ యూనియన్స్ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల వారు నాలుగు భారీ విద్యుత్ ప్రభలు నిర్మించారు. ప్రభల పై పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



మాదలలో వేంచేసియున్న శ్రీమహంకాళి అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

మెదడు జబ్బుతో బాధపడుతున్న యువకుడికి సాయం

సత్తెనపల్లి: పట్టణానికి చెందిన అందె రమేష్, శాలినీ దంపతుల కుమారుడు మృత్యుంజయరావు మెదడు సంబంధిత జబ్బుతో బాధపడుతున్నాడు. ఆపరేషన్‌కు సుమారు రూ.15 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. దీంతో వారు విజయవాడలోని పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని సహాయం కోరారు. బుధవారం సత్తెనపల్లి వచ్చిన పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు గుర్రం చినవీరయ్య, సభ్యుల సమక్షంలో రూ.10వేల చెక్కును బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి గోలి వంశీ కృష్ణ, స్థానిక పద్మశాలి నాయకులు గోరంట్ల పిచ్చయ్య, కుక్కడపు కిషోర్, దామర్ల గురునాథరావు, గంజి వీరాస్వామి, వంగర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



సాయం అందజేస్తున్న దాతలు

450 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



నాటుసారా బట్టీలను ధ్వంసం చేస్తున్న ఎస్ఐ అమీర్

బెల్లంకొండ: నాటు సారా తయారు చేస్తున్న బట్టీలపై బుధవారం మధ్యాహ్నం ఎస్ఐ కె.అమీర్ ఆధ్వర్యంలో మెరుపు దాడులు చేశారు. మండలంలోని నందిరాజుపాలెం పరిధిలోని అటవీ ప్రాంతంలో దొంగమడుగు అనే ప్రదేశంలో నాటు సారా కాస్తున్నారన్న సమాచారంలో ఎస్ఐ సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడుల్లో సుమారుగా 450 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి, ధ్వంసం చేశారు. సారా తయారు చేస్తున్న సామాగ్రితో పాటుగా ఒక లీటర్ నాటుసారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. సారా కాస్తున్న వ్యక్తులు తాము వస్తున్నామన్నా సమాచారంతో పరారైనట్లు పేర్కొన్నారు. ఎస్ఐ వెంట కానిస్టేబుళ్లు రాజేష్, ఎల్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



బెల్లంకొండ: రాబోవు ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గంలో మళ్లీ వైఎస్సార్ సీపీ అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. పాపాయపాలెం గ్రామంలో పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో పార్టీ నాయకులు కలసిమెలసి ఉండాలని, మండలంలో పార్టీకి కంచుకోట అయిన పాపాయపాలెం గ్రామంలో వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీ వచ్చే విధంగా నాయకులు పని చేయాలని సూచించారు.

లోఓల్టేజీ సమస్యకు పరిష్కారం

నాదెండ్ల: మేజర్ పంచాయతీ గణపవరం గ్రామంలో లోఓల్టేజీ సమస్య పరిష్కారానికి విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. విద్యుత్ వినియోగం పెరగటంతో లోఓల్టేజీ సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామస్తు లు విద్యుత్‌శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేశారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి రూ.30 లక్షల వ్యయంతో గ్రామంలో నాలుగుచోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారు. జాతీయ రహదారి సమీపంలోని శివా గెస్ట్‌హౌస్ వద్ద ఒకటి, పశువుల ఆసుపత్రి సమీపంలో ఒకటి, మసీదు బజారులో ఒకటి, పద్మశాలీల పేటలో ఒకటి చొప్పున ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం శివా గెస్ట్‌హౌస్ వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను చార్జ్ చేశారు.



సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉందాం

మంత్రి అంబటి రాంబాబు

మాదల(ముప్పాళ్ళ): మనమంతా మరలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉందామని, మాదల మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో మరలా రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర జలవనరులశాఖమంత్రి అంబటిరాంబాబు అన్నారు. మండలంలోని మాదల గ్రామంలో వేంచేసియున్న శ్రీమహంకాళి అమ్మవారి వార్షిక తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా బుధవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మంత్రి అంబటిరాంబాబు కు ఘనస్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందించారు. అనంతరం గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు నిర్మించిన విద్యుత్‌ప్రభ వద్దకు వెళ్లి నిర్వాహకులను అభినందించారు. తిరునాళ్ల అనేది గ్రామాల్లో ఐక్యతను కొనసాగించేందుకు ఎంతగానో దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఎంతో వ్యయప్రయాసాలతో కూడినప్పటికీ వైఎస్సార్ సీపీ ప్రభ నిర్మించటం గర్వంగా ఉందన్నారు. అందరూ క్షేమంగా ఇళ్ళకు వెళ్ళాలని ఆకాక్షించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామ ఉప సర్పంచ్ యలవర్తిపాటిసైదా, తిరుమలశెట్టిఅయ్యప్ప, జంగాల శ్రీనివాసరావు, చావారాయుడు, బొడ్డేటిజయరావు, రెండెద్దులవెంకటేశ్వరరెడ్డి, శిరిగిరిగోపాలరావు, అచ్యుతశివప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నియంత్రణ పై మాక్‌డ్రిల్

సత్తెనపల్లి: అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా దేశ వ్యాప్తంగా హాస్పిటల్స్‌లో అగ్ని మాపక శాఖ వారు మాక్ డ్రిల్ డెమో నిర్వహించాలనే పిలుపు మేరకు పట్టణంలోని అపూర్వ హాస్పిటల్, గజ్జల హాస్పిటల్‌లో సత్తెనపల్లి అగ్నిమాపక సిబంది బుధవారం మాక్ డ్రిల్, డెమో చేయడం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినపుడు వాటిని ఎలా నియంత్రించాలి? రోగులను ఎలా కాపాడాలనేదాని పై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఏమాత్రం ఆందోళన చెందకుండా వైద్యశాలలో ఉన్నవారిని ఎలా కాపాడాలి, అందుకు ఎం చేయాలి అనే దాని పై వైద్యశాల సిబ్బంది చేత, మాక్ డ్రిల్, డెమో చేసి చూపించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి అగ్నిమాపక అధికారి అలా.శ్రీనివాసరావు, డ్రైవర్ ఆపరేటర్ రామకష్టారావు, ఫైర్ మాన్ మోహన్ బ్రాబు,ఫైర్ మాన్ ఓ.శ్రీనివాసరావు, ఫైర్‌మాన్ గోవిందు, ఫైర్ మాన్ నాగేశ్వరరావు, ఫైర్ మాన్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలోని గజ్జల వైద్యశాలలో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ట్రాన్స్‌జెండర్లు ప్రభుత్వ ప్రయోజనాలు పొందవచ్చు

న్యాయవాది ఏడుకొండలు

సత్తెనపల్లి: ప్రతి ఒక్క ట్రాన్స్‌జెండర్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, తద్వారా ప్రభుత్వం నుంచి అనేక ప్రయోజనాలు పొందవచ్చునని లీగల్ సర్వీస్ సభ్యుడు, న్యాయవాది ఎం ఏడుకొండలు అన్నారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ డ్రాప్ ఇన్ సెంటర్లో ట్రాన్స్‌జెండర్స్ కు లింగమార్పిడి చట్టం– 2019 పై బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్యానల్ అడ్వకేట్ దివ్వెల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 14 ప్రకారం ప్రతి ఒక్కరు సమానత్వ హక్కు కలిగి ఉన్నారన్నారు. ట్రాన్స్‌జెండర్స్ కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ట్రాన్స్‌జెండర్స్ పోర్టల్ ద్వారా యూనిక్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను పొందవచ్చని, అలానే డిస్టిక్ మెజిస్ట్రేట్ ద్వారా ఆఫ్లైన్లో ట్రాన్స్‌జెండర్స్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. సోషల్ వలంటీర్ వెలుగూరి సుబ్బరాయుడు మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్స్ ప్రభుత్వ శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకుని తద్వారా మెరుగైన జీవితాలను పొందాలన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు ఎకౌంటు కలిగి ఉండి కొంత నగదు దాచి పెట్టుకోవడంతో పాటు డ్వాక్రా గ్రూపుల ద్వారా మరి కొంత మొత్తాన్ని సంపాదించుకుని సమాజంలో మంచిగా బతకాలన్నారు. ప్యానల్ అడ్వకేట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయ సేవ సాధికార సమితి సేవల ను ఉపయోగించుకుని వారికి ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించుకోవాలని, వారి సమస్యలను మండల సర్వీస్ అథారిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పార లీగల్ వాలంటీర్ కాజా, డ్రాప్ సెంటర్ నిర్వాహకుడు ఉదయ్ రాజ్, ట్రాన్స్‌జెండర్స్‌లు పాల్గొన్నారు.

నర్సరీ చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ఉద్యాన శాఖ అధికారిని జనని

సత్తెనపల్లి: నర్సరీ చట్టం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఉద్యాన శాఖ అధికారిని సీహెచ్ జనని అన్నారు. సత్తెనపల్లి మండలం వెన్నాదేవి, కంకణాలపల్లి గ్రామాల్లో ఉన్న షేడ్ నెట్ నర్సరీలను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీ నిర్వాహకులు నర్సరీ చట్టం –2010 ప్రకారం నర్సరీ రిజిస్ట్రేషన్, లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నర్సరీ లైసెన్స్ కోసం షేడ్‌నెట్ చుట్టూ 8–14 అడుగుల ఎత్తు వరకు ఇన్‌సెక్ట్ ప్రూఫ్ నెట్ తో రక్షణ కల్పించాలన్నారు. నెట్ హౌస్ డబల్ డోర్ సిస్టం కలిగి ఉండాలని, నెట్ హౌస్ లో ఉన్న షేడ్ నెట్ గాని, ఇన్‌సెక్ట్ గాని, కీటకాలు లోపల ప్రవేశించడానికి అవకాశం లేకుండా ఎటువంటి రంధ్రాలు ఉండరాదన్నారు. నారును ప్రోటేలలో నాటి వాటిని ఎత్తైన మడులపై అమర్చాలన్నారు. ప్రోటేలలో శుద్ధి చేసిన కోకోపిట్టు మాత్రమే వాడాలని, శుద్ధి చేయుటకు కోకోపిట్‌కు ఒక కేజీ ట్రైకోడెర్మా విరిడి, ఒక కేజీ సుడోమోనస్ కలపాలన్నారు. నర్సరీ యజమాని విత్తనాన్ని కొనుగోలు చేసినప్పుడు విత్తనాల ప్యాకెట్ మీద విత్తన రకం, లాట్ నంబర్, కంపెనీ యొక్క లేబుల్‌ని గమనించి నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. నర్సరీదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కోస తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొత్తగా షేడ్ నెట్ వేసిన నర్సరీలు, రెన్యువల్ చేసుకోవాల్సిన నర్సరీదారులు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. లైసెన్స్ లేనియెడల, నాసిరకు నారు అందించిన యెడల అటువంటి నర్సరీలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నారు ధర అధిక ధరతో రైతులకు విక్రయించిన యెడల తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



షేడ్‌నెట్‌లను పరిశీలించి సూచనలు చేస్తున్న ఉద్యాన శాఖ అధికారిని జనని

సహకార సంఘాలను లాభాలబాట పట్టించాలి

సత్తెనపల్లి: రైతులకు సేవలు అందించే ధూళిపాళ్ల ది.ఆంధ్రాబ్యాంక్ రైతు సేవా సహకార సంఘంను లాభాలబాట పట్టించాలని సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు అన్నారు. బుధవారం సంఘం ఆవరణలో జరిగిన సర్వసభ్య సమావేశానికి చైర్మన్ నలబోతు శివన్నారాయణ అధ్యక్ష వహించారు. పురుషోత్తమరావు మాట్లాడుతూ సకాలంలో రుణాలు వసూలు చేయాలని, రుణాలకు సంబంధించి ఎప్పటికపుడు రైతులకు తెలియ చేయాల్సిన భాధ్యత అధికారుల పై ఉందన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శివన్నారాయణ మాట్లాడుతూ బ్యాంకులు రైతులకు ఇతోధికంగా సహకరించాలని ఆయన కోరారు. రైతులకు ఇచ్చే రుణాలపై ఇండియన్ బ్యాంక్ తొమ్మిది శాతం వడ్డీని వసూలు చేస్తుందని ఇది తీవ్ర ఇబ్బందిగా మారిందని వడ్డీ తగ్గించకపోతే సహకార సంఘం వేరే బ్యాంకు ఖాతాలు మార్చు కుంటామంటూ దూళిపాళ్ల రైతు సేవా సహకార సంఘం తీర్మానం చేసింది. సమావేశంలో రాజుపాలెం మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ మహాలక్ష్మి, ఎంపీటీసీ వీరమ్మ, డీసీఏ ఓ కొండలు, మేనేజర్ చంద్రశేఖర్, స్థానిక నాయకులు రాయపాటి కామేశ్వరరావు, డైరెక్టర్లు శివారెడ్డి ,వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

అప్రమత్తంగా వ్యవహరించాలి

చిలకలూరిపేటటౌన్: అగ్ని ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఇన్‌చార్జి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎస్.భాస్కరబాబు చెప్పారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవ ల్సిన జాగ్రత్తలపై ఆసుపత్రి సిబ్బందికి బుధ వారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు అగ్ని మాపక పరికరాలు ఉపయో గించే విధానాన్ని వివరించారు. అగ్నిమాపక సిబ్బంది ఎస్.వెంకయ్య, కె.శివ నాగేశ్వరరావు, పీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.